# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 408 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.10.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సీఎం




## రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవదాసఖామంత్రి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సహచర మంత్రి ఆదివాసీ ముద్దు బిడ్డ, సోదరి సీతక్క కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ

## పబ్‌లు, క్లబ్‌లు కాదు అసెంబ్లీకి రండి సీఎం రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9**

కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌ను ఆహ్వానించానని.. ప్రతిపక్ష నేత సభకు రావాలని సూచన చేశా కానీ సవాల్ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీధుల్లో, క్లబుల్లో, పబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చకు రమ్మన్నాం. కానీ ఒకాయన (కేటీఆర్) ప్రెస్ క్లబ్?కి వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారని ఫైర్ అయ్యారు. ఆయన పేరు ఎత్తడం కూడా నా స్థాయికి తగదని.. ఇకనైనా వీధులు, పబ్బులు, క్లబ్బులు కాకుండా చట్ట సభలకు చర్చకు రావాలన్నారు. బుధవారం (జులై 9) ప్రజా భవన్?లో కృష్ణా, గోదావరి జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పీపీటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక 10 ఏళ్లు కేసీఆరే సీఎంగా ఉన్నారు. నీటి పారుదల శాఖకు కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులే మంత్రులుగా ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం చేశారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవంటూ గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్?కు సలహా ఇచ్చారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రకటించిందే కేసీఆర్. కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారు" అని విమర్శించారు. రాష్ట్రంలోకి కృష్ణా ప్రవేశించిన చోటే నీటిని ఒడిసి పట్టుకోవాల్సిందని.. జురాల నుంచే తెలంగాణకు నీళ్లు తెచ్చుకునేది ఉంటే రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. అనాడు చిన్నారెడ్డి జురాల విషయం చెప్తే.. నిండు సభలో కేసీఆర్ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆంధ్రవాళ్లు శ్రీశైలం వెనకాల పోతిరెడ్డి పాడు నుంచే నీటిని తోడేస్తున్నారన్నారు. కుల్వకుర్తి ఎత్తిపోతలకు ఇప్పటికీ నీటి కేటాయింపు లేదని.. కృష్ణాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ మాట్లాడుతోందని ఫైర్ అయ్యారు. గంతల నాగరాజు(GNR)

## జమ్మికుంటలో గంజాయి ముఠా అరెస్ట్

**జమ్మికుంటలో గంజాయి ముఠా పట్టివేత**
**పోలీసుల అదుపులోకి నలుగురు యువకులు**
**గంజాయి విలువ రూ.3.75 లక్షలు**
**పోలీసుల దాడి విజయవంతం**




**కరీంనగర్, నివాస్ న్యూస్ జూలై 9**

మత్తు మాయలో యువతను పడేస్తున్న గంజాయి ముఠాను జమ్మికుంట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ గోడౌన్ సమీపంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఆకస్మిక తనఖాలో నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి మొత్తం 15 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ. 3.75 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. పోలీసులకు నమ్మదగిన సమాచారం అందడంతో సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో గస్తీ చేపట్టారు. అనుమానాస్పదంగా రెండు బైక్‌లపై వచ్చిన నలుగురు వ్యక్తులు పారిపోవడానికి యత్నించగా వారిని అదుపులోకి తీసుకుని పరిశీలించగా గంజాయి ఉన్నట్టు నిర్ధారణ అయింది. విచారణలో బయటపడ్డ నిజాలు వీరు గత ఆరు నెలలుగా గంజాయిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి యువతకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ నుండి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారని కూడా విచారణలో వెల్లడైంది.

నిందితుల వివరాలు...

1. మోహమ్మద్ అఫ్రీద్ (23) – భీమ్పల్లి (1.4 కిలోలు గంజాయి – రూ. 35,000)
2. పాశం తరుణ్ (24) – వావిలాలపల్లి (5.055 కిలోలు – రూ. 1,26,375)
3. జనగాం శశి ప్రీతం (24) – తీగలగుట్టపల్లి (6.380 కిలోలు – రూ. 1,59,500)
4. బండి పూర్ణచందర్ కుమార్ (23) – కిసాన్ నగర్ (2.165 కిలోలు – రూ. 54,125)

మొత్తం స్వాధీనం: 15 కిలోల గంజాయి
మొత్తం విలువరూ. 3,75,000
ఏసీపీ వి. మాధవి వ్యాఖ్యలు

నేడు బుధవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ ఏసీపీ వి. మాధవి మాట్లాడుతూ: "మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు పాడవుతోంది. మాదక ద్రవ్యాల దందాకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు గట్టిగా పనిచేస్తున్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరుతున్నాం." దాడిలో పాల్గొన్న సిబ్బంది ఎస్. రామకృష్ణ – ఇన్‌స్పెక్టర్ ఎ. సతీష్ – సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. యాఖుబ్ – హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, ఆర్. జలేందర్ – కానిస్టేబుళ్లు పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.






## తిరిగి ఉద్యోగంలో చేరిన బ్రిటన్ ప్రధాని రిషి సూనక్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9**

బ్రిటన్ మాజీ ప్రధాన మంత్రి రిషి సునాక్ కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు. గోల్డ్‌మన్ శాక్స్‌లో సీనియర్ అడ్వైజర్‌గా తిరిగి సేవలు అందించనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. 2001లో రిషి సునాక్ ఇదే సంస్థలో అనలిస్ట్ హోదాలో చేరి 2004 వరకు అక్కడ పనిచేశారు కన్జర్వేటివ్ పార్టీతో 2010 నుంచి కలిసి పనిచేసిన రిషి సునాక్ 2015లో రిచ్‌మండ్ అండ్ నార్తల్లెర్టన్ ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత 2017, 19లలోనూ గెలుపొందిన ఆయన.. బ్రెగ్జిట్‌కు తన మద్దతు తెలియజేశారు. ఆ సమయంలో ట్రెజరీ సెక్రటరీ, ఛాన్సలర్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు. 2020 నుంచి 2022 వరకు బోరిస్ జాన్సన్ ప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన సునాక్.. బ్రిటన్ ప్రధానిగా ఎన్నికై అక్టోబర్ 2022 నుంచి జులై 2024 వరకు సేవలందించిన విషయం తెలిసిందే.

## తెలంగాణకు కేంద్రం భారీ శుభవార్త

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9**

తెలంగాణకు కేంద్రం భారీ శుభవార్త చెప్పింది. తెలంగాణకు ఎరువుల కొరత తీరుస్తామని పేర్కొంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి వినతికి కేంద్ర ప్రభుత్వం స్పందించింది. తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ బిగ్ సక్సెస్ అయింది. తెలంగాణకు ఎరువుల కొరత తీరుస్తామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి నడ్డాతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈమేరకు నడ్డాను కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి ఈ విజ్ఞప్తి చేశారు. వానా కాలం సీజన్ కు సంబంధించి ఏప్రిల్– జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని సీఎం రేవంత్ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు చేరి, సాగు పనులు జోరుగా సాగుతున్న సమయంలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. ఈ మేరకు ఖరీఫ్ సీజన్ కు



సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కు అవసరమైన మేరకు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కోరారు. ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2023–24 యాసంగి తో పోలిస్తే 2024–25 యాసంగి లో యూరియా అమ్మకాలు 21% అధికమయ్యాయని అన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రస్తావించారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 9**

మంత్రి సీతక్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాకు అత్యంత ఆత్మీయురాలు, సోదరి, తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. మీరు నిండు నూరేళ్లు ఆనంద, ఆరోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను.

# కూల్ డ్రింక్ తాగించి యువతిపై లైంగికదాడి



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూలై 9

తెలంగాణ జగిత్యాల జిల్లా ధర్మపురిలో కూల్‌డ్రింక్‌లో నిద్రమాత్రలు కలిపి 19ఏళ్ల యువతిపై ఓ ఆన్‌లైన్ పత్రిక విలేకరి గంగాధర్ లైంగికదాడి చేశాడు. అనంతరం సెల్‌ఫోన్‌లో వీడియో తీసి తన స్నేహితుడికి షేర్ చేయగా, అది సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో బాధితురాలి తల్లి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి మంగళవారం గంగాధర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. యువతిని వైద్యపరీక్షలకు పంపారు.

# కల్తీ కల్లు కలకలం కూకట్‌పల్లిలో కల్తీ కల్లు బాధితుల్లో ముగ్గురు మృతి




హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 09

గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తులసిరామ్ (47), బొజ్జయ్య (55) మృతి చెందగా... ఇంట్లోనే ప్రాణాలు కోల్పోయిన నారాయణమ్మ (65) మీముగ్గురు మృతులూ హెచ్‌ఎంటీ హిల్స్‌లోని సాయిచరణ్ కాలనీకి చెందినవారని తెలిపిన అధికారులలి కల్తీ కల్లు కారణంగా మృతుల సంఖ్య పెరుగుతుండటంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# దేశవ్యాప్తంగా భారత్ బంద్ చేపట్టిన కార్మిక సంఘాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9

8 గంటల పని విధానం, కొత్త లేబర్ కోడ్ ను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఆందోళనలు వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్ కు మద్దతుగా ఎక్స్ లో పోస్ట్ చేసిన ఎమ్మెల్సీ కవిత కార్మికుల హక్కులను కాలరాసే కొత్త కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని కవిత డిమాండ్.

# గంగిరెడ్డి ని పరామర్శించిన కావలి ఎమ్మెల్యే



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 9

కావలి పట్టణం ఒకటవ వార్డు మద్దూరుపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఎన్.గంగిరెడ్డి ప్రమాద కారణంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించి త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు అరెస్ట్




హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 9

ఐపీఎల్ క్రికెట్ వ్యవహారంలో జగన్మోహన్ రావును అరెస్ట్ చేసిన సీఐడీ. విజిలెన్స్ నివేదిక ఆధారంగా హెచ్‌సీఏపై కేసు నమోదు చేసిన సీఐడీ.. ఐపీఎల్ ఫ్రాంచైజీ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను(SRH) టిక్కెట్ల కోసం బెదిరించినట్లు ఆరోపణలు. బెదిరింపులపైన సమగ్ర దర్యాప్తు చేసిన విజిలెన్స్ శాఖకాగా గత 2025 సీజన్లో లక్నో తో జరిగిన మ్యాచ్ రోజు స్టేడియంలోని వీఐపీ గేట్లకు హెచ్ సి ఏ తాళాలేసిన విషయం తెలిసిందే!

# గగన్‌యాన్ ప్రాజెక్టులో ఇస్రో మరో ముందగుడు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9

భారత ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో ఇస్రో మరో కీలక ముందడుగు గగన్‌యాన్ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌పై రెండు హాట్ టెస్టులు జూలై 3న మహేంద్రగిరిలో విజయవంతంగా నిర్వహించిన ఇస్రో ఈ టెస్టులతో విశ్వాసం పెరిగిందని, త్వరలో పూర్తి వ్యవధి టెస్టులు నిర్వహిస్తామని తెలిపిన ఇస్రో

# యాపిల్ సీఓఓగా భారత సంతతి వ్యక్తి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9

యాపిల్ కీలక మార్పులు సీఓఓగా సబిహ్ ఖాన్, డిజైన్ బృందం టిమ్‌కుక్ ఆధీనంలోకి టెక్ దిగ్గజం యాపిల్ కీలక నాయకత్వ మార్పులు చేసింది. కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సి ఓ ఓ) జెఫ్ విలియమ్స్ పదవీ విరమణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో. భారతీయ మూలాలున్న సబిహ్ ఖాన్ కొత్తగా సీఓవోగా నియమితులయ్యారు. ఇకపై యాపిల్ డిజైన్ బృందం నేరుగా సీఈవో టిమ్‌కుక్‌కు నివేదించనుంది గత రెండు దశాబ్దాలుగా యాపిల్ లీడర్‌షిప్ టీంలో ఉన్న సబిహ్ ఖాన్.. ఆపరేషన్స్ విభాగంలో కీలక పాత్ర పోషించారు.

# సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన

## పేలుడు ఘటనలో ఇప్పటివరకు 44 మంది మృతి ఇంకా లభించని 8 మంది ఆచూకీ



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 09

10 రోజులుగా సిగాచి పరిశ్రమలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ తమ వారి ఆచూకీ లభిస్తుందేమోనని కుటుంబ సభ్యుల పడిగాపులు వందకు పైగా శాంపిల్స్ పంపినా మ్యాచ్ కాని డిఎన్‌ఏ బాధిత కుటుంబాల్లో సన్నగిల్లుతున్న ఆశలు చివరి ప్రయత్నంగా బూడిదలో దంతాల కోసం అన్వేషిస్తున్న రెస్క్యూ బృందాలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న 16 మంది క్షతగాత్రులు ప్రమాద సమయంలో 143 మంది ఉండగా ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డ 61 మంది ఆస్పత్రుల్లో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన 14 మంది కార్మికులు.

# 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలి కనీస వేతనం 26,000 ఇవ్వాలి.

## సీఐటీయూ జిల్లా నాయకులు కే యం మహేందర్, గోవిందు రామకృష్ణ



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మక్తల్ నియోజక వర్గం నర్వ మండల కేంద్రములో అంబేద్కర్ కూడలి నుండి ఎం ఆర్ఓ ఆఫీస్ వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ గంట పాటు నిరసన కార్యక్రమం అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ లోనీ సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగాసిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నేతలు రామకృష్ణ, కే యం మహేందర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల శ్రమను దోచి ముకేష్ అంబానీ, గౌతమ్ అదాని లాంటి బడా కార్పొరేట్, పెట్టుబడుదారులకీ లాభాలు పెంచే విధానాలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెరతీసిందని ఫలితంగా కార్మికులు శ్రమ చేయలేక ఉద్యోగాలు కోల్పోవడం నిరుద్యోగులుగా లేదా ఆరోగ్యాలు దెబ్బతిని చనిపోయే ఘటనలు కూడా మున్ముందు జరిగే అవకాశం ఉందని పని ఒత్తిడి కారణంగా ఇప్పటికే చాలామంది చనిపోతున్న నేపథ్యంలో ఈ లేబర్ కోడ్ లు పూర్తిస్థాయిలో అమలయితే కార్మిక వర్గం పూర్తిగా వెట్టిచాకిరిరిలోకి వెళుతుందని అన్నారు. ఈ సమ్మె సందర్భంగా జరిగిన ర్యాలీ,సభలకు నాయకత్వం వహించిన గోవిందు ,మహేందర్, రామకృష్ణ లు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను, నూతన విద్యా విధానం 2020 చట్టం వల్ల విద్యా వ్యాపారీకరణ జరుగబోతుందని మరియు 100 రోజుల పని ఉపాధి హామీ చట్టానికి నిధులు రోజు రోజుకి కోత విధిస్తూ తూట్లు పొడిచే బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నర్వ మండలంలో ఉన్న రైతు లు,కార్మిక , కర్షక కూలీ, నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షా, కార్యదర్శులు జమున,గిరిజా నాయకులు వనజ , భాగ్య, విజయ లక్ష్మి, సుశీల ,లక్ష్మి, మంజుల, ఆశా వర్కర్స్ యూనియన్ పి హెచ్ సి అధ్యక్షులు

పద్మా,కార్యదర్శి అంజమ్మ , నాయకులు మనెమ్మ , శివమ్మ , లక్ష్మి, మున్సిపల్ యూనియన్ మండల కార్యదర్శి రామచంద్రి, మండల నాయకులు శ్రీను నాయకులు , ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ మండల అధ్యక్షుడు వెంకటన్న , అయ్యన్న , అంజి, నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు గోవిందు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ, ఆశా , ఆయాలు, పారిశుద్ధ్య కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక ,కర్షక సార్వత్రిక సమ్మె విజయవంతం

## పుంజనూర్ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మాగనూరు అంతర్ రాష్ట్ర రహదారిపై ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది సమ్మెను ఉద్దేశించి ఉపాధ్యక్షులు ఆంజనేయులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులు అనుకూలంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డిఎ బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ను రద్దు చేయాలని కోరుతు కార్మిక వర్గం డిమాండ్ చేయడం జరిగింది ఎనిమిది గంటల పని దినాన్ని ఈ మధ్యకాలంలో గుజరాత్లో కర్ణాటకలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో శనివారం రోజు రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 282 జీవోను తీసుకొచ్చి 10 గంటలకు పొడిగించడం జరిగింది. సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలు 26 ఇవ్వాలని సామాజిక భద్రత చట్టం పీఎఫ్ ఈఎస్ఐ 9,000 రూపాయలు పింఛన్ అమలు చేయాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని భవన నిర్మాణ ,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకొని సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని మాట్లాడడం జరిగింది ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రకవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు 24 గంటల పాటు వైద్య విద్య ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న అంగన్వాడి,ఆశా, మధ్యాహ్న భోజన, కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు . కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రామలింగమ్మ, అయేషా , ఎల్.లలిత,మల్లమ్మ, లీలావతి ,రాగసుధ మధ్యాహ్న భోజన కార్మికులు మైముద ,ప్రమీల,ఉమాదేవి, లలిత ,ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ ,మండల అధ్యక్షురాలు అనురాధ, పార్వతమ్మ, శాంతమ్మ, పద్మ, పారిజాత, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అశోక్ , వెంకటప్ప, వివో ఏల సంఘం అధ్యక్షులు పుంజనూర్ బాబు, రాఘవేంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోల్వార్ నర్సింలు, ఒంటెల వెంకటయ్య ,ఆటో యూనియన్ నాయకులు నామాలి తిమ్మప్ప ,బాల్ దాస్ నరేందర్, రైతు సంఘం నాయకులు వాకిటి వెంకటయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు, సాకేత్, గొల్ల నరేష్, సిఐటియు నాయకులు బ్యాగరి నర్సింలు, సగరం ఆంజనేయులు, భాస్కర్ రాఘవేంద్ర ,మంగలి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# మామతో ఆ యవ్వారం

## కూతురిని హత్య చేసి మరో యువకుడిపై నెట్టిన తల్లి

ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూలై 9






మామతో ఆ యవ్వారం కూతురిని హత్య చేసి మరో యువకుడిపై నెట్టిన తల్లి.. పోలీసుల దర్యాప్తులో బయటపడిన అసలు ట్విస్ట్! ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో సభ్య సమాజం అసహ్యించుకునే ఘటనలో కోర్టు ఇద్దరికి జీవిత ఖైదు శిక్ష విధించింది. మామ, కోడలు వివాహేతర బంధాన్ని చూసిన చిన్నారిని ఇద్దరూ కలిసి హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాలోని బోనకల్లు మండలానికి చెందిన పాలెపు నరసింహారావు అనే తన కొడుకు హరికృష్ణకు, సునీత అనే మహిళతో వివాహం జరిపించాడు. కొన్నాళ్ల తర్వాత ఈ దంపతులు ఓ ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. ఆ బిడ్డ పెరిగి 12 ఏళ్ల వయస్సుకు వచ్చింది. అయితే గత కొన్నాళ్లుగా ఆమె తల్లి సునీత, తన మామ నసింహరావుతో వివాహేతర సబంధం పెట్టుకుంది. ఈ క్రమంలోనే తన భర్త హరికృష్ణ ఇంట్లో లేని సమయంలో సునీత, తన మామతో ఏకాంతంగా ఉండడాన్ని ఆమె 12 ఏళ్ల కుమార్తే చూసింది. కూతురు తమను చూడడాన్ని తల్లి, ఆమె మామ గమనించారు. తమ సంబంధం గురించి ఎక్కడ బయటపెడుతుందోనని భయపడిపోయారు. ఈ క్రమంలోనే తన కుమార్తెను హత్య చేసేందుకు సునీత తన మామాతో కలిసి ప్లాన్ వేసింది. పథకం ప్రకారం ఇంట్లో బాలిక నిద్రిస్తున్న సమయంలో తన మామతో కలిసి సునీత ఇంట్లోకి వచ్చింది. నిద్రిస్తున్న బాలిక కాళ్లు, చేతులు కట్టేసి వైరుతో గొంతు బిగించి హతమార్చింది. ఈ నెపం తమ మీదకు రాకుండా ఉండేందుకు బాలికకు ఫిట్స్ వచ్చిన పడిపోయినట్టు నాటకం ఆడారు. బాలికను వెంటనే స్థానిక హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ఖమ్మం తరలించాలని చెప్పడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ బాలికను పరీక్షించిన వైద్యులు చనిపోయినట్టు నిర్ధారించారు. అయితే బాలిక మృతదేహానికి పోస్ట్‌మార్టం చేయొద్దని సుతీన, ఆమె మామ వైద్యులను కోరారు. ఈ క్రమంలో బాలిక మెడపై వైర్‌తో బిగించిన అచ్చులను గుర్తించిన వైద్యులు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే హాస్పిటల్‌కు చేరుకున్న నాటి ఎస్ఐ కవిత ఘటనపై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఒవైసీ ఫాతిమా కాలేజీపై క్లారిటీ ఇచ్చిన హైడ్రా



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 09

ఆ కాలేజీని ఎందుకు కూల్చలేదని అందరూ అడుగుతున్నారు ఎఫ్ టి ఎల్ లో కాలేజీ నిర్మించినందుకు గత సెప్టెంబర్‌లో తొలగిస్తామన్నాం పేద ముస్లిం మహిళల విద్య కోసం ఆ సంస్థ నడుస్తోంది ఈ కాలేజీలో ఎలాంటి ఫీజులు వసూలు చేయరు అందులో 10 వేల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు పేదల కోసం పనిచేస్తున్న కాలేజీ కాబట్టి సామాజిక కోణంలో ఆలోచించి చర్యలు తీసుకోలేకపోతున్నాం ఎంఐఎం నాయకుల ఆస్తుల వ్యవహారంలో కఠినంగా నీవ్యవహరిస్తున్నాం హైడ్రా

# విశాఖ నేడు సింహాచలంలో గిరి ప్రదక్షిణ

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 9 32 కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేయనున్న భక్తులు. గిరి ప్రదక్షిణకు అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు..గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు.టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసిన అధికారులు.సింహాచలంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు.




# ఆధార్ ఫస్ట్ గుర్తింపు కాదు యు ఐ డి ఏ ఐసీఈవో




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమోదయోగ్యమైన గుర్తింపు పత్రాల జాబితా నుంచి ఆధార్‌ను మినహాయించాలనే అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై స్పందించిన యు ఐ డి ఏ ఐ సి ఈ ఓ. భువనేశ్ కుమార్. ఆధార్ ఎప్పుడూ మొదటి గుర్తింపు పత్రం కాదని స్పష్టం చేశారు. నకిలీ ఆధార్ కార్డుల నివారణకు క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను వినియోగించాలని సూచించారు. కొత్త ఆధార్ యాప్ అభివృద్ధిలో ఉందని అన్నారు.

# కరీంనగర్‌లో మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీ



కరీంనగర్ నివాస్ న్యూస్ జూలై 09

కరీంనగర్ పట్టణంలోని మారుతి నగర్‌లో బుధవారం ఉదయం మహిళపై దుండగులు దాడి చేసి మెడలోని పుస్తెలతాడును అపహరించారు. బాధితురాలు స్వరూప ఇచ్చిన సమాచారం ప్రకారం, గుర్తు తెలియని వ్యక్తి ఆమెను బెదిరించి బలవంతంగా పుస్తెలతాడును తీసుకెళ్లినట్లు వెల్లడించారు. స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# ఏపీ కేబినెట్ సమావేశం నిర్ణయాలు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 9

ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. "హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. గత ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్ ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గింపు

# ఎన్నికల సంఘం ఈ సంవత్సరం ఐదు రాష్ట్రాలలో ఓటర్ల జాబితాలను సవరించనంది




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9

ఎన్నికల సంఘం ఈ సంవత్సరం చివరి నాటికి అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ / పుదుచ్చేరిలలో ఓటర్ల జాబితాలను సవరించనుంది. బీహార్ తర్వాత, రోల్ క్లీనప్ కోసం ఈసీహై-ఇన్ఫిల్ట్రేషన్ జోన్‌లను లక్ష్యంగా చేసుకుంది లక్ష్యం: ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా నుండి పౌరులు కాని వారి ఎంట్రీలను తొలగించడం

# మందమర్రినల్లాల ఓదెలు ఆరోగ్యంగా తిరిగివచ్చినందుకు మొక్కుబడి తీర్చుకున్న వేటూరి సత్యనారాయణ



మందమర్రి, నివాస్ న్యూస్ జూలై 9

మాజీ ప్రభుత్వ విప్, మందమర్రి నేత నల్లాల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా స్వస్థలమైన మందమర్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓదెలు త్వరగా కోలుకోవాలని కోరాగట్టు అంజనేయ స్వామికి మొక్కుబడి పెట్టిన వేటూరి సత్యనారాయణ తన మొక్కుబడిని నెరవేర్చుకున్నారు. ఓదెలు ఆరోగ్యంగా తిరిగి వచ్చారని తెలుసుకున్న వెంటనే, వేటూరి సత్యనారాయణ గారు. మంగళవారం రోజున కోరగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో "ఓదెన్న" పేరిట ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "మనసారా మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకోవడం అనేది భక్తికి నిదర్శనం. ఓదెలు గారు శీఘ్రంగా కోలుకోవడంలో ఆంజనేయ స్వామి కరుణ ఉందని నేను నమ్ముతాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు సత్యనారాయణ. నారా లింగన్న. ముంజం నరసయ్య. జెర్రీగల రవి బండారు సత్యనారాయణ. . వాసాల శంకరి సంఘీ సంతోష్ ఏర్పుల రవి ఆగునూరి పోశం తుంగపిండి శంకర్. పాల్గొన

# బియ్యం అక్రమ రవాణాపై నిఘా : మంత్రి నాదెండ్ల మనోహర్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : బియ్యం అక్రమ రవాణా జరగకుండా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని అధికారులను పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతులకు ప్రభుత్వం వ్యతిరేకం కాదన్నారు. ఎగుమతిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సులభంగా ఎగుమతులు చేసుకోవచ్చన్నారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి బయటకు వెళ్లే బియ్యం సరఫరాలో పిడిఎస్ (సబ్సిడీ) బియ్యం కలిపే ప్రసక్తే లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విశాఖ, కాకినాడ, నెల్లూరు పోర్టు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24/7 సిబ్బందితో తనిఖీలు చేపట్టాలని, అవసరమైతే చెక్‌పోస్టులు పెంచాలని అధికారులకు మంత్రి సూచించారు. కాకినాడ పోర్టు వద్ద పిడిఎస్ బియ్యం నియంత్రణ బాగా జరుగుతోందని, విశాఖ, నెల్లూరు పోర్టు ప్రాంతాలను కూడా మరింత పటిష్టం చేయాలని సూచించారు. జాతీయ రహదారులపై కూడా అవసరమయ్యేచోట చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 85 కేసులు నమోదు కాగా, అందులో 21 కేసులు పోర్టు ఏరియాలో నమోదయ్యాయని, విశాఖపట్నం జిల్లాలో 92 కేసులు నమోదు కాగా, అందులో 9 కేసులు పోర్టు ప్రాంతంలో, నెల్లూరు జిల్లాలో 62 కేసులు నమోదు కాగా, అందులో 6 కేసులు కృష్ణపట్నం పోర్టుకు సంబంధించినవని మంత్రి నాదెండ్ల తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన మానవహారం.....







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 09 నివాస్ న్యూస్ ప్రతినిధి:-సిఐటియు ఆధ్వర్యంలోర్యాలీ-ప్రదర్శన - మానవహారం. జూలై 9 సార్వత్రిక సమ్మె సందర్భంగా కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ ఆఫీసు నుండి దుబాయ్ బిల్డింగ్ వరకు భారీ కార్మిక ర్యాలీ నిర్వహించడం జరిగిందని సిఐటియు జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. కార్మిక హక్కులను కాపాడాలి. కార్మికుల కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి. కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలి. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 5వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద హాజరై కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్మికులు పోరాటం చేసే సాధించుకున్న హక్కులను నేటి పాలకులు హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. జవహర్ నగర్ సిపిఎం పార్టీ నాయకులు శివన్నారాయణ, బాలు దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడ్ల రాములు, సిహెచ్. కృష్ణ , కే. రవి, డి.కృష్ణ , వి. మల్లేష్, హెచ్. బాలమ్మ, ఈ. బాలేష్, ఎం. లింగమని, ఏం. కిష్టమ్మ, ఎం. రాములమ్మ, జి. లక్ష్మి, జి. వెంకటేశ్, బి. వెంకటేష్, కే. రాజు, బి. సాయికుమార్ , యం. బాబు, రాజేశ్వరి, ఏన్. శారద. కే. అశ్విని, ఈ. దేవేందర్, సిహెచ్. మహేష్, ఏ. భారతి, కే. సుధాకర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులతోపాటు 120 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.....

# టెక్సాస్ వరద బీభత్సం 109కి చేరిన మృతుల సంఖ్య160 మంది గల్లంతు

## టెక్సాస్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు

## సమ్మర్ క్యాంప్‌లో 27 మంది చిన్నారులు, కౌన్సిలర్ల మృతి

## గ్వాడలుపే నది వెంట కొనసాగుతున్న సహాయక చర్యలు

## కెర్ కౌంటీలో విపత్తుగా ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్

## ఘటనపై ఐక్యరాజ్యసమితి తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9


అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సంభవించిన ఆకస్మిక వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఓ సమ్మర్ క్యాంప్‌లో చిన్నారులు, కౌన్సిలర్లు సహా మొత్తం 109 మంది ఈ జల ప్రళయానికి బలయ్యారు. మరో 160 మందికి పైగా గల్లంతైనట్టు అధికారులు వెల్లడించారు. గ్వాడలుపే నది వెంట సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్వాడలుపే నది తీరంలోని హంట్ ప్రాంతంలో ఉన్న 'క్యాంప్ మిస్టిక్'లో ఈ ఘోరం జరిగింది. ఈ క్యాంప్‌కు చెందిన 27 మంది చిన్నారులు, కౌన్సిలర్లు మరణించినట్టు క్యాంప్ నిర్వాహకులు సోమవారం తెలిపారు. ఈ ఊహించని విషాదంతో తాము తీవ్ర వేదనకు గురయ్యామని, బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గల్లంతైన వారి కోసం స్థానిక అధికారులతో కలిసి గాలిస్తున్నట్టు చెప్పారు. కెర్ కౌంటీ షెరీఫ్ లారీ లీథా ప్రకారం.. క్యాంప్‌కు చెందిన మరో ఐదుగురు చిన్నారులు, ఒక కౌన్సిలర్ ఆచూకీ ఇంకా లభించలేదని తెలుస్తోంది. వరదలు సంభవించినప్పుడు క్యాంప్‌లో సుమారు 750 మంది చిన్నారులు ఉన్నారు. ఈ వరదల కారణంగా మొత్తం 161 మంది గల్లంతయ్యారని, వారిని గుర్తించేందుకు గ్వాడలుపే నదీ వ్యవస్థ అంతటా గాలింపు చర్యలు కొనసాగుతాయని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ మంగళవారం మీడియాకు తెలిపారు. తప్పిపోయిన తమ బంధువులు లేదా స్నేహితుల గురించి సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గవర్నర్ అభ్యర్థన మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెర్ కౌంటీని విపత్తు ప్రాంతంగా ప్రకటించారు. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యంగా సెలవుల సమయంలో జరిగిన ఈ దుర్ఘటనలో చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




# కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఎవ్వరికీ తాకట్టు పెట్టం.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 9

ఎంతటి వారొచ్చినా నిటారుగా నిలబడి కొట్లాడుతం. దేవుడే ఎదురుగా వచ్చి నిలబడినా ఎదురించి ప్రజలకు అండగా నిలబడుతాం. తెలంగాణ ప్రజల్లో శాశ్వతంగా, గొప్పగా నిలిచిపోయే విధంగా మా విధానం ఉంటుంది. ప్రజల హక్కులను తాకట్టు పెట్టం.." అని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తేల్చి చెప్పారు. ప్రజలు ఒక విశ్వాసం, నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారు. తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో దేవుడే వచ్చి ఎదురుగా నిలబడినా దేవుడినైనా ఎదురించి తెలంగాణ ప్రజల తరఫున నిలబడుతం. కృష్ణా, గోదావరి జిలాల్లో తెలంగాణ హక్కుల విషయంలో ఎవ్వరూ అధైర్య పడొద్దు అని భరోసానిచ్చారు. కృష్ణా, గోదావరి నదీ జలాలు : వినియోగం : వివాదాలు అన్న అంశంపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై జ్యోతీరావు పూలె ప్రజా భవన్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు. కృష్ణా జలాలపై గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలతో పాటు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ప్రాధాన్యత, దాన్ని తర్వాత క్రమంలో తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు స్థల మార్పు, తదనంతర పరిణామాలపై మంత్రి మరో ప్రజెంటేషన్ రూపంలో సమగ్రంగా వివరించారు. మేడిగడ్డలో నీటిని నిలువ చేస్తే ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలోని అంశాలను విడమరిచి చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలపై శాసనసభలో అర్థవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై పాలసీ డాక్యుమెంట్‌ను సభ ముందు అందజేస్తామని చెప్పారు. స్పీకర్ అనుమతితో నీటి పారుదల రంగ నిపుణులు, న్యాయ శాఖ నిపుణులు, స్టేక్ హోల్డర్స్ అందరినీ ఆహ్వానించి ఒక మంచి



కేటాయింపులు జరగాలన్నారు. "నీటి వాటాలో తెలంగాణ హక్కుల కోసం సంబంధిత సంస్థలు, కేంద్ర ప్రభుత్వం ముందు వాదనలు వినిపించడమే కాకుండా న్యాయస్థానాల్లో పోరాడుతున్నాం. ఈ విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి గారు స్వయంగా సమన్వయం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే నీటి వాటాలో రాష్ట్ర హక్కులు దక్కేవి. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూడా నివశిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి ఉమ్మడి కోటా కింద నీటి వాటా కోరి ఉంటే ఈరోజు పరిస్థితి కొంత భిన్నంగా ఉండేది. తెలంగాణ నీటిని రాయలసీమకు తరలించడం వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పనికిరాకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ రకంగా తక్కువ ధరకు లభించే విద్యుత్ విషయంలోనూ అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన కల్వకుర్తికి నీటి కేటాయింపులను పూర్తి చేయలేదు. బీమా, నెట్టెంపాడు, నల్గొండకు గ్రావిటీతో తీసుకెళ్లే ఎస్ఎల్ బీసీ పూర్తి చేయలేదు. ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయని కారణంగా తెలంగాణకు అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిపై 2007-08 లో ప్రాణిహిత చేవెళ్ల (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి) ప్రాజెక్టు తుమ్మడిహెట్టి నుంచి ప్రాంతాన్ని, అంచనాలను, పేరును మార్చడమే కాకుండా బేసిన్ల సాకుతో రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని ఆయకట్టును తొలగించడం వల్ల నష్టం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం 54 లక్షల ఎకరాలకు నీరిస్తే,

# మహిళల కోసం త్వరలో అధినేత్రి వర్క్‌షాప్ టి పి సి సి చీఫ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 9

తెలంగాణ : మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంచడానికి త్వరలో అధినేత్రి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. మహిళలను లీడర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చట్టసభల్లో వాళ్లకు సీట్లు పెరగనున్నాయని అన్నారు. త్వరలో అధినేత్రి వర్క్‌షాప్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే అమిలినేని రేపటి పర్యటన




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ది10-07-2025 శెట్టూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉదయం 08.00 గంటలకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు పాల్గొంటారు. 9.00 గంటలకు శెట్టూరు జడ్పీ హై స్కూల్ నందు మెగా టీచర్, పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొని అక్కడే 35 లక్షల విలువ చేసే డెస్కులు అందజేస్తారు 10.30 గంటలకు కళ్యాణదుర్గం కరణం చిక్కప్ప పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే మెగా టీచర్, పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొంటారు కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై కవరేజ్ చేయవలసినదిగా మనవి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి కార్యాలయం ప్రజావేదిక

# అదంతా ఓ ప్లాన్ ఇలాంటి ర్యాలీలు జగన్ కి చెల్లాయి అచ్చం నాయుడు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 9

రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్ కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారు? అని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్లో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5 లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ. 12కు కొనాలని నిర్ణయించాం. రూ. 8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ. 4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. రైతుల సమస్య పరిష్కరించాలన్న ఆలోచనే జగన్ కు లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడటమే జగన్ ఉద్దేశంగా కనబడుతోంది. ముందుకెళ్లిన కారు వెనక్కి రావడం.. పక్కకు రావడం అంతా ఓ ప్లాన్. చిత్తూరు జిల్లా రైతు ప్రకాశ్ రెడ్డి తోటలోని మామిడిని ముందే అమ్మేశారు. జగన్ కారు వచ్చాక ట్రాక్టర్ల నుంచి మామిడిని కింద పోశారు. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారమే రోడ్లపై మామిడిని పోశారు. మామిడిని ముందే తోటలోకి చేరవేసి జగన్ వచ్చినప్పుడు ఇలా చేశారు. క్రిమినల్ మైండ్ తోనే ఇలాంటి పనులు చేస్తున్నారు"అని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు.

# బ్యాటరీ సైకిల్ సిద్ధూని అభినందించినపవన్ కళ్యాణ్

వినూత్న ఆవిష్కరణను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి
రూ. లక్ష ప్రోత్సాహకం అందజేత



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 9

అతి తక్కువ ఖర్చుతో.. బ్యాటరీతో నడిచే సైకిల్ ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థి రాజాపు సిద్ధూని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. సిద్ధూ ఆవిష్కరించిన సైకిల్ ని స్వయంగా నడిపారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదునుపెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్ పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. విజయనగరం జిల్లా, జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన సిద్ధూ సుదూరంలో ఉన్నకాలేజీకి వెళ్లేందుకు స్వయంగాఒక ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేశాడు.

# సుస్థిర అభివృద్ధిపై ఒకరోజు శిక్షణ




నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆత్రేయపురం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతి సూచిక 2.0పై ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్‌రామన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్‌డిఒ ఎస్‌టివి.రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూ ప్ పాల్గొన్నారు. ఆలమూరు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ -2.0పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు సుస్థిర అభివద్ధి, లక్ష్యాలు సాధించే దిశగా తొమ్మిది థీమ్‌లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారిణి స్నేహలత, ఎపిఎం ఎం.ధనరాజు, ఎపిఒ అరుణకుమారి, శిక్షణ అధికారి వై.అయ్యన్న, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. మామిడికుదురు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0, 2023-24 ఆర్థిక ఏడాదికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఎఎన్ఎం లకు, మండల్ లెవెల్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి డిఒ భవాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ కె.వెంకటేశ్వరరావు, ఇఒపి ఆర్‌డి అడబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉప్పలగుప్తం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడిఒ భూపతిరాజు తులసికృష్ణ అధ్యక్షతన పంచాయతీ రాజ్ సూచిక పురోగతిపై పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పిఆర్‌సి. రాజ్‌కుమార్, పిఆర్ ఎఇ వి.రాధాకృష్ణ, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎఇ కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొలాల మధ్య చెత్త డంపింగ్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అయినవిల్లి : పచ్చని పంట పొలాలను డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. మండలంలోని సిరిపల్లి నుంచి నేదునూరు వెళ్లే పచ్చని పంట పొలాల మధ్య గ్రామంలో సేకరించిన చెత్తను వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ మార్గంలోనే రైతులు పంట పొలాలకు వెళ్లే క్రమంలో ఆ ప్రదేశం వచ్చేటప్పటికి ముక్కులు మూసుకుని వెళ్లాల్సివస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పంట పొలాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్‌ను జనసంచారం లేని ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

# భద్రాచలం ఆలయ భూముల వివాదం పరిష్కరించండి..!

ప్రధానికి పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి..!
రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు కృషి..!
పిట్టా శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది









హైదరాబాద్ ప్రతినిధి 09 జూలై 2025:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భూముల వివాదం పరిష్కరించాలంటూ గౌరవ ప్రధాని నరేంద్ర మోదీకి భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి వినతిపత్రం పంపారు. అలాగే, ఈ విషయంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యుడు బలరాం నాయక్ లు పాల్గొనాలని పిట్టా శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు.

వివాదానికి మూలం – భద్రాచలం గుడి తెలంగాణలో, భూములు ఆంధ్రాలో

భద్రాచలం ఆలయం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నప్పటికీ, దాని పరిధిలోని వేల ఎకరాల భూములు పునర్విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జారిపోయాయి. ఫలితంగా దేవస్థానం పాలనకు సంబంధించిన అధికారులు, ఈ భూముల్లో సాగు చేస్తున్న రైతులు తీవ్ర భూముల వివాదంలో చిక్కుకున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు.

ఈ వివాదం బ్రిటిష్ పాలన నాటినుండే కొనసాగుతుండటం గమనార్హం. రైతులు తమ జీవనాధారమైన భూముల్లో అనేక దశాబ్దాలుగా శ్రమించి కుటుంబాలను పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆత్మీయతతో కూడిన ఆలయం అయిన భద్రాచలం రామాలయ భూముల సమస్యను కేంద్రం, రాష్ట్రాలు ఉభయంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి ప్రత్యేక విజ్ఞప్తి – భద్రాచల దర్శనం చేయండి

అయోధ్య రామమందిరం వివాదాన్ని పరిష్కరించి దేశ ప్రజల ప్రశంసలు పొందిన ప్రధాని నరేంద్ర మోదీ, ఇప్పుడు భద్రాచలం రామయ్య భూముల విషయంలోనూ చాణాక్య ధోరణితో, సహనంతో, శక్తితో పరిష్కారం చూపాలని పిట్టా శ్రీనివాసరెడ్డి కోరారు. ప్రధానమంత్రి భద్రాచలంలో రామాలయాన్ని సందర్శించాలి అని వినతిపత్రంలో పేర్కొన్నారు.

రైతులపై కేసులు కాకుండా న్యాయ పోరాటానికి ప్రాధాన్యం ఇవ్వాలి

ఇటీవల భూములపై అధికారులతో జరిగిన ఘర్షణల నేపథ్యంలో, రైతులు శాంతియుతంగా న్యాయపరమైన మార్గాల్లో పోరాడాలని, ఏపీ హైకోర్టు తీర్పును గౌరవించాలని, ఆ తీర్పు అనుకూలంగా లేకపోతే అప్పీల్ పిటిషన్ ద్వారా న్యాయ పోరాటం కొనసాగించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి సూచించారు. అధికారులపై భౌతిక దాడులు చేయడం వల్ల సమస్య మరింత క్లిష్టంగా మారుతుందని ఆయన హెచ్చరించారు.


న్యాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం అవసరం

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రెండు రాష్ట్రాల మధ్య పరస్పర చర్చ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత తప్పనిసరని పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాచలం రామయ్య భూములపై దశాబ్దాలుగా ఎదురవుతున్న వివాదానికి తెరపడాలని, భద్రాద్రి జిల్లాలోని రైతులు న్యాయం పొందాలని ప్రజల తరపున ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు.

# కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఎవ్వరికీ తాకట్టు పెట్టం.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 9

ఎంతటి వారొచ్చినా నిటారుగా నిలబడి కొట్లాడుతం. దేవుడే ఎదురుగా వచ్చి నిలబడినా ఎదురించి ప్రజలకు అండగా నిలబడుతాం. తెలంగాణ ప్రజల్లో శాశ్వతంగా, గొప్పగా నిలిచిపోయే విధంగా మా విధానం ఉంటుంది. ప్రజల హక్కులను తాకట్టు పెట్టం.." అని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తేల్చి చెప్పారు. ప్రజలు ఒక విశ్వాసం, నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారు. తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో దేవుడే వచ్చి ఎదురుగా నిలబడినా దేవుడినైనా ఎదురించి తెలంగాణ ప్రజల తరఫున నిలబడుతం. కృష్ణా, గోదావరి జిలాల్లో తెలంగాణ హక్కుల విషయంలో ఎవ్వరూ అధైర్య పడొద్దు అని భరోసానిచ్చారు. కృష్ణా, గోదావరి నదీ జలాలు : వినియోగం : వివాదాలు అన్న అంశంపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై జ్యోతీరావు పూలె ప్రజా భవన్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు. కృష్ణా జలాలపై గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలతో పాటు ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ప్రాధాన్యత, దాన్ని తర్వాత క్రమంలో తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు స్థల మార్పు, తదనంతర పరిణామాలపై మంత్రి మరో ప్రజెంటేషన్ రూపంలో సమగ్రంగా వివరించారు. మేడిగడ్డలో నీటిని నిలువ చేస్తే ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలోని అంశాలను విడమరిచి చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలపై శాసనసభలో అర్థవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై పాలసీ డాక్యుమెంట్‌ను సభ ముందు అందజేస్తామని చెప్పారు. స్పీకర్ అనుమతితో నీటి పారుదల రంగ నిపుణులు, న్యాయ శాఖ నిపుణులు, స్టేక్ హోల్డర్స్ అందరినీ ఆహ్వానించి ఒక మంచి సానుకూల వాతావరణంలో చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ శాశ్వత హక్కులను కాపాడుకోవడం కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు వాస్తవాలు చేరవేయడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. వరద జలాలను వినియోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ వాదనను ముఖ్యమంత్రి గారు తోసిపుచ్చారు. ముందు నికర జలాల్లో వాటా తేలాలన్నారు. నికర జలాల్లో వాటా తేలిన తర్వాత మిగులు, వరద జలాల్లో ప్రొరేటా ప్రకారం ఇరు రాష్ట్రాలకు



కేటాయింపులు జరగాలన్నారు. "నీటి వాటాలో తెలంగాణ హక్కుల కోసం సంబంధిత సంస్థలు, కేంద్ర ప్రభుత్వం ముందు వాదనలు వినిపించడమే కాకుండా న్యాయస్థానాల్లో పోరాడుతున్నాం. ఈ విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి గారు స్వయంగా సమన్వయం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే నీటి వాటాలో రాష్ట్ర హక్కులు దక్కేవి. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూడా నివశిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి ఉమ్మడి కోటా కింద నీటి వాటా కోరి ఉంటే ఈరోజు పరిస్థితి కొంత భిన్నంగా ఉండేది. తెలంగాణ నీటిని రాయలసీమకు తరలించడం వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పనికిరాకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ రకంగా తక్కువ ధరకు లభించే విద్యుత్ విషయంలోనూ అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన కల్వకుర్తికి నీటి కేటాయింపులను పూర్తి చేయలేదు. బీమా, నెట్టెంపాడు, నల్గొండకు గ్రావిటీతో తీసుకెళ్లే ఎస్ఎల్ బీసీ పూర్తి చేయలేదు. ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయని కారణంగా తెలంగాణకు అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిపై 2007-08 లో ప్రాణిహిత చేవెళ్ల (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి) ప్రాజెక్టు తుమ్మడిహెట్టి నుంచి ప్రాంతాన్ని, అంచనాలను, పేరును మార్చడమే కాకుండా బేసిన్ల సాకుతో రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని ఆయకట్టును తొలగించడం వల్ల నష్టం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం 54 లక్షల ఎకరాలకు నీరిస్తే, ఎకరాకు 93 వేల రూపాయలు ఖర్చయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం 15 లక్షల ఎకరాలకు నీరు ఇస్తే, ఎకరాకు 11.47 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ఇలా ప్రతి విషయంలోనూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. నీటి వాటాలకు సంబంధించిన అంశాలపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వాస్తవాల ప్రాతిపదికన ఒక నివేదికను అందించారని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముఖ్యమంత్రి అభినందనలు

# కార్మికులపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు

వి కోట :నివాస్ న్యూస్ ప్రతినిధి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పై కక్ష సాధింపు విధానాలు కొనసాగిస్తోందని జిల్లా పంచాయతీ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి గోవిందు తెలిపారు. దేశ వ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన వి కోటలో గ్రామపంచాయతీ కార్మికులు, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వివిధ కార్మిక సంఘాలు సమైక్యంగా పోరాడి మన హక్కులను పరిరక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్రంలో ఉన్న కూటమి పార్టీలు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని వారు ఈ



సందర్భంగా నినాదాలు చేశారు.

# ప్రసన్న లాంటి చీడ పురుగులను రాజకీయాల నుంచి తరిమేయండి

జూలై 9 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం కోవూరు నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేకే ప్రసన్న చెవాకులు పేలుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విడవలూరు మండలం వరిణి, దండిగుంట గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇంటిటికెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. యోగ క్షేమాలు విచారిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలు అందని వారి సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెడు తిరుగుళ్లకు దూరంగా వుండాలని స్థానిక యువతకు హితోపదేశం చేశారు. సామాజిక మాధ్యమాల్లో పడి చదువులు పాడు చేసుకోకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలంటూ వరిణి, దండిగుంట యువకులకు క్రికెట్ కిట్, వాలి బాల్ అందచేయాలని ఆమె వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. నడవలేని ఓ దివ్యాంగుడి అవస్థలు చూసి స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందచేస్తానని హామీ యిచ్చారు. వరిణి గ్రామ పెద్దలతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. పంచాయతి స్థలాన్ని శ్మశానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. లిఅండగా నిలిచి



సంఘీభావం ప్రకటించిన వారికి ధన్యవాదాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఆగష్టు 15 నుంచి అమలు చేయనున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి తెలిపారు. ప్రసన్న అనుచిత వాఖ్యలపై స్పందించి తనకు సంఘీభావం రెలిపిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష ఇతర మంత్రులు సహచర ఎమ్మెల్యేలు, కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలకు ధనవ్యావాదాలు తెలియచేసారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం చేస్తానని ఎవరికి ఏ సమస్యలున్నా నేరుగా తనతో వచ్చి కలవాలన్నారు. రెండు దశాబ్దాలుగా పూడిక తీయని కాలువలలో తాము చేపట్టిన సిల్ట్ క్లియరెన్స్ కార్యక్రమం ద్వారా వరద ముప్పు నుంచి రక్షణతో పాటు ఆయుకట్టులోని చివరి ఎకరాకు సాగునీరు అంది పంటలు సుభిక్షంగా పండాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్య కొనుగోఇల్లు చేయడమే కాకుండా 24 గంటలలో హమాలీ కూలీలతో సహాఖాతాలలో రైతులకు అండగా నిలిచిందన్నారు. తాను ఎవరి పట్ల ఎటువంటి వివక్ష పాటించనని అందరు తనకు సమానమేనన్నారు. కోవూరు నియోజకవర్గం టిడిపిలో కొత్త పాత వర్గాలు లేవని ఉండేది చంద్రబాబు వర్గమేనన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆడపల శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున, మాధవరావులతో పాటు టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో భారీ ర్యాలీ..







పిడుగురాళ్ల నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 9 వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో తాసిల్దార్ ఆఫీస్ నుండి హైలాండ్ సెంటర్ వరకు సిఐటియు ,ఎఐటియుసి, సిటియు ,తదితర కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ఆదాని ,అంబానీ లాంటి కార్పొరేటర్ సేవల మునిగితేలీ కార్మిక హక్కులను కాల రాసిందని ఆయన విమర్శించారు, బ్రిటిష్ కోసం ఊఃకాలం నుంచి పోరాట సాధించుకున్న 44 న చట్టాలను రద్దుచేసి హనాలుగు వేతన కోడ్స తీసుకువచ్చిందని ,దీనివలన కార్మికులు బికారులుగా మారతారని,కనుక వెంటనే లేబర్ కోడ్స రద్దు చేయాలని కార్మిక చట్టాలను పగలబందిగా అమలు చేయాలని కార్మికులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఏళ్ల తరబడీపనిచేస్తున్న కాంట్రాక్ట్ అఔటుసోర్స్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్తో కూడిన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు సంఘం నాయకులు మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని ,ఋణ విమోచన చట్టం తీసుకొచ్చి రైతుకున్న రుణాలను రద్దుచేసి రైతు ఆత్మహత్యలు అరికట్టాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం కల్పించాలని, గ్రామీణ ఉపాధి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని 200 రోజులు కల్పించి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ,ఈ పథకాన్ని పట్టణ ప్రాంతానికి విస్తరింపజేయాలని, కనీస వేతనాలు బోర్డును ఏర్పాటు చేసి నిజ వేతనాలు నిర్ణయించాలని తదితర డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలకు కార్మిక ,రైతాంగం సిద్ధం కావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిటియు నాయకులు ఓర్చు కృష్ణ ఏఐటిసి నాయకులు సత అక్కినపల్లి బాలయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు డి శాంతమనణి ఎస్ కే హాజరా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బత్తుల రామారావు, దేవరకొండ మార్తమ్మ కంపా వీరమ్మ మార్తమ్మ గద్దె శ్రీను వేముల శీను , రిక్షా నాయకులు షేక్ బాబు , కోటేశ్వరరావు హమాలీ వర్కర్ సీనియర్ నాయకులు ఎస్ సంపతి వెంకటకృష్ణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జగన్నాథం జగ్ర ఏసు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ డెంగ్యూ కార్యక్రమాలు భాగంగా దాచేపల్లిలో ఆరోగ్య శాఖ ర్యాలీ...

దాచేపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి మా మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ దాచేపల్లి పట్టణంలో బుధవారంఅవగాహన మరియు ర్యాలీ సమావేశం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమంలో డాక్టర్ అమూల్య మాట్లాడుతూ ప్రజలందరూ దోమతెరలు వాడాలని , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలను నిర్మూలించాలని, జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని చెప్పడమైనది. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి పట్టాభి, హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మయ్య, సరస్వతి, లలిత కుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు


# గ్లామర్ షోలో నిన్ను కొట్టేవారే లేరు 'మృణాల్'



2019లో వచ్చిన 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మృణాల్ ఠాగూర్.. తన టాలెంట్, అందం, అద్భుతమైన అభినయంతో సినీ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు అందుకున్న నటి. టెలివిజన్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఆమె, హిందీ టీవీ సీరియల్స్‌లో మెరిసి, సినిమాల వైపు అడుగులేశారు. ఆమె నటనతో మెప్పించి, అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వరుస ఛాన్స్ లు అందుకుంది. 2019లో వచ్చిన 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఇక బాలీవుడ్‌లో అనంతరం అమ్మడు పలు వెబ్ సీరీస్ లలో కూడా మంచి క్రేజ్ అందుకుంది. అనంతరం మెల్లగా టాలీవుడ్‌లోనూ అడుగు పెట్టారు. తెలుగులో ఆమె చేసిన తొలి చిత్రం 'సీతారామం' ఏ స్థాయిలో సక్సెస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ సరసన ఆమె 'సీత' పాత్రలో అదరగొట్టారు. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇన్ని సినిమాలు చేయడమెలా? ఆ సినిమా తరువాత బాలీవుడ్‌లో కూడా ఆమెకు మంచి ఆఫర్లు వచ్చాయి. 'సీతారామం' తర్వాత మృణాల్ టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా మారింది. నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' మూవీలో కూడా ఆమె ప్రధాన పాత్రలో కనిపించారు. ఈ మూవీ మరో హిట్ కావడంతో మృణాల్‌కు టాలీవుడ్‌లో మరింత క్రేజ్ పెరిగింది. ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు షేర్ చేశారు. అందులో ఆమె తెల్లటి కలర్‌లో రంగుల డిజైన్ ఉన్న లాంగ్ గౌన్‌లో చాలా అందంగా మెరిసిపోతున్నారు. ఆమె సింపుల్ స్టైల్, క్యూట్ లుక్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. బ్యాక్‌లెస్ డ్రెస్‌లో ఆమె క్యూట్ అండ్ క్లాసీగా కనిపించారు. మేకప్ కూడా సింపుల్‌గా, నేచురల్ గ్లోతో ఉన్నది. ఫ్యాన్స్ ఈ స్టిల్స్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ టాలీవుడ్ బాలీవుడ్‌లో పలు ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. సన్ ఆఫ్ సర్దార్ సినిమాతో పాటు మరో మూడు హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. ఇక అడివి శేష్ తో డెకయిట్ అనే సినిమా చేస్తోంది.

# కృతి శెట్టి వాలెంటైన్ వైబ్స్.. పొట్టి గౌనులో ఇలా.


. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కృతి, తెలుగుతో పాటు తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. క్యూట్ హీరోయిన్ కృతి శెట్టి, 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లో సాలిడ్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమాతోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన కృతి తన లుక్స్‌తో యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఆ తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్, ది వారియర్ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల మరింత దగ్గరైంది. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కృతి, తెలుగుతో పాటు తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. ఇన్ని సినిమాలు చేయడమెలా? అయితే, వరుసగా వచ్చిన 'మాచర్ల నియోజకవర్గం, ది వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించకపోవడం ఆమెకు కాస్త నిరాశని కలిగించింది. సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న కృతి, ఇలాంటి స్లో ఫేజ్‌లో కూడా సోషల్ మీడియాలో తన స్టైలిష్ ఫోటోషూట్స్‌తో హవా చూపిస్తుంది. ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండింగ్‌లో నిలుస్తుంది. తాజాగా కృతి వాలెంటైన్స్ డే స్పెషల్‌గా వైట్ ఫ్లోరల్ గౌన్‌లో ఫోటోషూట్ చేసి ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈ స్టిల్స్‌లో ఆమె గ్లామర్ టచ్‌తో క్యూట్ లుక్స్ కనబరిచింది. పచ్చని పువ్వుల బొకే పట్టుకుని, స్వీట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోజులిచ్చింది. ముఖ్యంగా ఆమె చిరునవ్వు, సింపుల్ మేకప్ తో నేచురల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. "వాలెంటైన్స్ డే లేదా గాలెంటైన్స్ డే మీరు ఏది సెలబ్రేట్ చేస్తున్నారు?" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కి ఫ్యాన్స్ నుంచి రిప్లైలు వెల్లువలా వచ్చాయి. రాజకీయ నాయకుడిపై



బ్రహ్మానందం కామెంట్స్! కృతి సినిమాల్లో ప్రస్తుతం కాస్త స్లోగానే ఉన్నా, సౌత్‌లో కొన్ని ప్రాజెక్ట్స్‌లో చర్చలు జరుగుతున్నాయి. తమిళంలో ఒక బిగ్ హీరోతో నటించే అవకాశం ఉందని టాక్. అలాగే టాలీవుడ్‌లో ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం కూడా ఆమెను అనుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కృతి, తన నెక్స్ట్ మూవీస్‌తో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోషూట్‌తో కృతి మరోసారి ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. మరీ ఈ అందంతో అమ్మడు ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి

# పుష్పరాజ్ కుమార్తె స్టన్నింగ్ లుక్

పావని కరణం .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. తెలుగు ఫిలింసర్కిల్స్ లోను ఈ తెలుగమ్మాయి ప్రతిభ గురించి చర్చ సాగుతోంది. పావని కరణం .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. తెలుగు ఫిలింసర్కిల్స్ లోను ఈ తెలుగమ్మాయి ప్రతిభ గురించి చర్చ సాగుతోంది. పుష్ప 1, పుష్ప 2 చిత్రాల్లో నటించిన పావని కరణం ఎంపిక చేసిన పాత్రకు పూర్తి న్యాయం చేసింది. అసలు ఇంటి పేరుతో ఒక ఐడెంటిటీ లేని పుష్పరాజ్ కి అన్న కూతురు కావేరిగా పావని నటించింది. అంతేకాదు సొంత అన్నయ్య అజయ్.. పుష్పరాజ్ ని అవమానిస్తుంటే, చివరికి అతడిని అన్ని అవమానాల నుంచి బయటపడేసే కీలక పాత్రలో పావని కనిపించింది. పుష్ప 2 క్లైమాక్స్ ని అర్థవంతంగా ముగించేందుకు సుకుమార్ ఎంతో తెలివిగా అజయ్ కుమార్తె పాత్రను ఉపయోగించుకున్నారు. ఆ పాత్రలో అద్భుతంగా నటించింది పావని. ఇన్ని సినిమాలు చేయడమెలా? పల్లెటూరిలో ఇంటి పేరు లేకుండా ఉంలికున్న దానికొడుకు అంటే ఆ బాధ ఎలా ఉంటుందో పల్లెల్లో నివశించే పుష్పరాజ్ లాంటి వ్యక్తులకు తెలుస్తుంది. ఆ బాధను తెరపై పండించడంలో బన్ని వందశాతం మార్కులు కొట్టేసాడు. అలాగే కీలక సమయంలో అజయ్ కుమార్తె పై సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. అకస్మాత్తుగా కొందరు పోకిరి కుర్రాళ్లు పుష్పరాజ్ అన్న కూతురు కావేరి (పావని)ని కిడ్నాప్ చేసాక యాక్షన్ డ్రామా మరో లెవల్ కి చేరుకుంటుంది. చిన్నాన్న పుష్పరాజ్ పాత్రలో ఎమోషనల్ కంటెంట్ ని ఎలివేట్ చేసేందుకు పావని పాత్ర సహకరించింది.



ఇక పావని పదహారణాల పల్లెటూరి తెలుగమ్మాయి ఎలా ఉంటుందో అలాగే తెరపై చీరల్లో మురిపించింది. క్లైమాక్స్ లో పావనిని అడ్డు పెట్టుకుని పుష్పరాజ్ పై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్న రౌడీలకు జీవితంలో మర్చిపోలేని విధంగా ఏం జరిగిందన్నది తెరపైనే చూడాలి.

నివాస్ న్యూస్

# గోల్డెన్ ఛాన్స్ అందుకున్న శర్వరి



నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మరో మాస్టర్‌పీస్‌ను అందించాలని డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ప్లాన్ చేస్తున్నాడు. సినిమాను ఈ వేసవిలో సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ మొదలుపెట్టి నెక్స్ట్ ఇయర్ వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారట ఇదిలా ఉంటే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ఇప్పుడు ఈ సినిమాలో హీరోయిన్ ను ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు శర్వరి అయితే సరిగ్గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశారట చిత్ర మేకర్స్. ఇంతియాజ్ రాసుకున్న పాత్రకు శర్వరి అయితేనే సరిగ్గా సరిపోతుందని అందరూ భావిస్తున్నారట. శర్వరి గురించి ఆడియన్స్ కు ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. శర్వరి గత కొన్నేళ్లుగా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాల్లో వేదా, బంటీ ఔర్ బబ్లీ2 మరియు ముంజ్యా సినిమాలు బాగా గుర్తింపు తెచ్చుకున్నాయి. శర్వరి నటించిన అన్ని సినిమాల్లో ముంజ్యా సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ను వసూలు చేయడంతో పాటూ విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. అయినప్పటికీ శర్వరి నుంచి ఇప్పటివరకు అద్భుతమైన నటన ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూడలేదు. అయితే ఇంతియాజ్ అలీ ఎప్పుడూ తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ దృష్టి పెడతాడు. ఆయన గత సినిమాలు తమాషా, హైవే, జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ లో హీరోయిన్ పాత్ర బాగా హైలైట్ అయిన విషయం తెలిసిందే. అలాంటి డైరెక్టర్ తో కలిసి పని చేయాల్సి రావడం నిజంగా శర్వరికి చాలా మంచి అవకాశం.